www.aksharadarbar.com
మంగళవారం 30, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :150 | పేజీలు : 04 వెల : 05

పోలీసుల అదుపులో మావోయిస్టులు?

చర్ల మండలంలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారని మావోలు లేఖ విడుదల

02

సీపీఐ (మావోయిస్టు) పార్టీ ఏటూరునాగారం - మహదేవపూర్ దళ సభ్యులు ముగ్గురు పోలీసుల చేతికి చిక్కినట్లు తెలిసింది. నిరాయుదులైన తమ పార్టీ సభ్యులు జైసింగ్, రమేష్ లను ఈ నెల 29వ తేదీన, సుక్కిని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో పోలీసులు పట్టుకుని దాచిపెట్టి చిత్రహింసలకు గురిచేస్తున్నారని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, పెద్దపల్లి (జేఎండబ్ల్యూపీ) డివిజన్ కమిటీ కార్యదర్శి పి వెంకటేష్ పేరుతో ఒక ప్రకటన విడుదలైంది. అదుపులో ఉన్న ముగ్గురు మావోయిస్టులను పోలీసులు ఎన్ కౌంటర్ పేరుతో చంపే ప్రయత్నం చేస్తున్నారని, వారికి ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా తక్షణమే విడుదల చేయాలని లేఖలో డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారిని 24 గంటల్లో కోర్టుకు హాజరు పరచాలని, వారికి ఎలాంటి హాని జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక నాయకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ అరెస్టును ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు.

– అక్షరదర్బార్, ఏటూరునాగారం



రూ. 6,190 కోట్లు మాఫీ

- రెండో విడత రుణమాఫీ నిధులు విడుదల
- రైతుల ఖాతాల్లో రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు జమ
- 6.4 లక్షల మందికి లబ్ధి
- రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు
- అసెంబ్లీ ఆవరణలో అట్టహాసంగా రైతు రుణ మాఫీ కార్యక్రమం
- హాజరైన సీఎం రేవంత్, మంత్రులు భట్టి, తుమ్మల
- జిల్లాల్లోనూ పండుగ వాతావరణంలో వేడుకలు
- అన్నదాతల హర్షాతిరేకాలు

02

తెలంగాణ రైతులకు మరోమారు సర్కార్ శుభవార్త చెప్పింది. లక్షన్నర లోపు పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. రెండో విడత రైతు రుణమాఫీ నిధులను మంగళవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. మొత్తం 6.4 లక్షల మంది రైతులకు రూ.6,190 కోట్లు జమ చేశారు. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేయగా రుణమాఫీ ద్వారా ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం అసెంబ్లీ ఆవరణలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు రుణ మాఫీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. మరోపక్క రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ లు వేదికగా రైతు రుణ మాఫీ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించారు. ఆయా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలువురు రైతులు తమ సంతోషాన్ని ముఖ్యమంత్రితో పంచుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ చైర్మన్లు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

- అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

విరిగిపడిన కొండచరియలు

107 మంది దుర్మరణం

- అంతకంతకూ పెరుగుతున్న మృతుల సంఖ్య
- మట్టి దిబ్బల కింద చిక్కుకున్న అనేకమంది
- 128 మందికి పైగా గాయాలు
- కేరళ రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలో ఘటన
- రంగంలోకి సైన్యం.. కొనసాగుతున్న సహాయక చర్యలు

03

కృష్ణమోహన్‌రెడ్డి యూటర్న్

- సొంత గూటికి గద్వాల ఎమ్మెల్యే

04

సరయూ నదిలో జనగామ యువతి గల్లంతు

- రామమందిర దర్శనానికి వెళ్లిన 15 మంది
- నదిలో స్నానం చేస్తుండగా వరద వదలడంతో ఘటన

04